# నళినీదళ సంస్థితమ్

రాధ పెళ్ళికి వెళుతున్నాది.

వాళ్ళక్కయ్య మరిదికి పెళ్ళట; రమ్మని వాళ్ళ బావ మరీ బలవంతంచేస్తే సరే అని రాధని వెళ్ళమన్నాను.

"ఆఖరికి కనుక్కున్నావే కాదు గదూ!" అన్నాను నవ్వుతూ.

"ఏమిటండీ—?" అంది రాధ తెల్లమొహంవేసి.

నేను జవాబుగా నవ్వేను. అలాటి చిలిపినవ్వు చూస్తే రాధకి కోపమేనా వస్తుంది; ఉడుకుపోతనమేనా వొస్తుంది.

"ఏమిటండీ అది! నవ్వుతారేమిటి?" అంది రాధ; తను గూడా నవ్వుతూ; విషయం గ్రహించలేని అసహాయతని వొప్పుగుంటూ.

"అదేనే—! మా 'ఫ్రెండు' పేరు!"

నిజంగా రాధ కనుక్కోలేదని గాదు. నే నెన్నిమాట్లడిగినా 'ఛా! ఎందుకు లెద్దురూ పరాయి ఆడవాళ్ళ గొడవలూ?' అనో, 'ఈమాటు కనుక్కొని చెప్తాన్లెండి—' అనో తప్పించుకుంటోంది రాధ.

'ఛీ — మీ కింకా చిన్నతనం పోలేదేమీ?' అని రాధ కోపం నటించింది.

'నీకు పుణ్యముంటుంది; పేరు కనుక్కొని చెప్పి మరీ వెళ్లు. ఓ ఉత్తరమ్ముక్క రాయాలన్నా పిల్చుకోవాలన్నా మా చెడ్డ యిబ్బందిగా వుంది!' అన్నాను — మళ్ళీ చిలిపిగా నవ్వి.

'బాగానే వుందండీ వరసా. ఎవరేనా వింటే నవ్వుతారు.'

'అదిగాదే — నా బాధ నీకే మర్థమవుతుంది? నిన్ను పిల్చినట్టు ఏమే అనీ ఒసే అనీ పిలుస్తే ఏం బావుంటుందీ, జ్యోతిగాను!'

'అంతే అంతే — అంతలో వుందన్నమాట. కట్టుకున్న పెళ్లాన్ని గనక ఏమే అని పిలుస్తారు; పరాయిపిల్లని పిలవాలంటే మాత్రం ఏమండీ సుబ్బలక్ష్మిగారూ అని పిలవ బుద్ధేస్తుందన్నమాట! అంది రాధ.

'అమ్మయ్య! దొరికేవు! అయితే మాత్రెందు పేరు సుబ్బలక్ష్మన్న మాట! మొత్తమ్మీద ఏదో విధంగా నాకు సాయం చెయ్యకుండా వుండలేవు.'

రాధ లేచివెళ్ళింది; విసుగు ప్రదర్శిస్తూ.

'సుబ్బలక్ష్మి నీ ముక్కూ — సూదీగా వున్నదీ,

సూదీ ముక్కుమీద — చురుకైన కళ్లున్నాయే—' అని గానం చేస్తూ వెనకాతలే వెళ్ళాన్నేను. స్నానపుగదిలో దూరి పల్లవికి స్వరంపోసి నానా అల్లరీ చేసేను. స్నానమై యివతలి కొస్తూవుంటే రాధ అక్కడ నిలబడి రెండుచేతులూ నడుమ్మీద సత్యభామ పోజులో బిగించింది. ఎర్రగా చూస్తున్నాదని అర్థమైంది. అటు చూడకుండా ఇంట్లో కెళిపోయేను.

ఏడాదైంది ఆ యింట్లో అద్దెకి దిగి. నేను వేష్ఫు ఎ కలు కిందొకటీ మీదొకటీ. కింద గదిలో ప్రయివేట్లు చెప్పుకుందికీ; మేడమీది

గదిలో పడక్కి ఏర్పాటు చేసుగున్నాం. వీధి కెదురూ కిటికీ దరికా యెలాగున్నా తప్పలేదు.

మొదట్లో తెలిసిందిగాదు, 'దెయ్యంలా ఎప్పుడూ అక్కడే నిల్చుంటుంది; చూద్దురూ! మరేం పని పాటూ లేనట్టుంది!"
అని రాధ అసహ్యం ప్రదర్శిస్తూ చెబితే కుతూహలం కొద్దీ చూసేను. ఎదురింటమ్మాయి – పగలానే – పొద్దున్నా, ఎండవేళా, అలపొద్దూ సాయంకాలమూ, ఆఖరికి మాటు మణిగేదాకానూ, అక్కడే – ఎదురుగా నించునేది! కాకపోతే వేళని బట్టీ వీలుని బట్టీ స్థలం మారిందేమో గాని, కనబడేటట్టుమాత్రం నించునేది!

"బొత్తిగా దెయ్యంలా లేదు రాధా! లక్షణంగా వుంది! పదహారేళ్ళ పడుచు సుమా!" అని నేనంటే; 'పోనద్దురూ, ఆ ముక్కూ ఆదీనూ!—' అంది రాధ. కొట్టొచ్చినట్టు కనబడిపోతూ ఉండడాన్ని గాబోలు, ముక్కుని గురించి చెప్పకపోడం అసాధ్యమైంది రాధకి; అయితేనేం—తప్పు పట్టడానికి ఏమీ లేదు; అందుకని అవక తవక పోలిక ఏదీ తేనూ లేకపోయింది.

స్కూల్లో అట్టే పనుండేది గాదు నాకు; పైగా హెడ్మాష్టరు 'అసమదీయుడు'. అంచేత ఎక్కువకాలం ఇంటి దగ్గిర గడపడం పడేది. ఈ ఎదురింటమ్మాయి ఏ కిటికీ దగ్గిర నే కూచుంటే ఆ కిటికీలోంచి కనబడేటట్టు నిలబడేది. అదీ వ్యాపకం కింద గాక పోయినా 'చూదాం' అన్నట్టుగా నేనున్నా కిటికీ దగ్గిర కుర్చీ వేసుకునీవాణ్ణి. హఠాత్తుగా మా రాధొచ్చి 'ఏమిటి చేస్తున్నారండీ?' అనంటే, "ఏమిటుంది? — మా ఫ్రెండూ నేనూ ఊసులాడుకుంటున్నాం—" అని నవ్వేవాణ్ణి—మా రాధ నా నవ్వు పంచుకునేది.

ఎవర్నీ అడక్కుండా గమనించిన విషయాలివి: వాళ్ళమ్మగారి పుట్టిల్లది. తాతగారూ తల్లీ కూతురూ వున్నారు. మేడమీద ఓ వాటా, కిందని ఒహాటీ అద్దెకిచ్చి, మిగిలిపోయిన వాటాలో వీళ్ళున్నారు. సుబ్బలక్ష్మి నాన్నగారై వుండాలి; ఒకాయన మళ్ళు

పంచే కళ్ళీల్చి కట్టుకొని మూడేసి రోజులకోసారి ఎవరో పొడ్వ కారు జీపులో సాయంకాలంపూట వొచ్చి మర్నాటి పొద్దున ఆ జీప్లోనే హడావుడిగా వెళిపోతాడు. పదహారు, పదిహేడేళ్ళున్న మా ఫ్రెండుకి చెల్లెళ్ళూ తమ్ముళ్ళూ లేరు; అన్నలూ అక్కలూ వుండడానికి వీల్లేదు; వాళ్ళమ్మ వయసునిబట్టి తల్లీ కూతురూ ఒకరికంటె వొకరు నాజూగ్గా నేపుగా పుష్టిగా వుంటారు ఇహ అవిక-వీలునుబట్టీ అవసరాన్నిబట్టీ ఏ గుమ్మంలోకి రావడం తప్పిస్తే మిగతా వేళంతా ఇంట్లోనే. మరి పొద్దున్నే కడిగిన గుమ్మంలో ముగ్గు వెయ్యడానికో మారూ, మధ్యాన్నం భోజనమైపోయాక చీపురు పుల్లతో పళ్ళు గొలుక్కుంటూ ఓ మాటూ, రాత్రి సద్దుమణిగాక తలుపులన్నీ వేసున్నాయో లేదో చూడ్డాకి వోమాటూ కంద యువతలి కొస్తుంది. (సరే- కూతుర్ని స్నానానికి లెమ్మనీ, భోజనానికి రమ్మని, పక్కేసుకోమనీ, మంచం ఎత్తమనీ చెప్పడానికీ వొస్తూంటుంది. అప్పుడప్పుడు సుబ్బలక్ష్మి వాళ్ళ తాతగారూ యివతలే పడుకుంటారు రోజూ, రాత్రి చాలాసేపటివరకూ కబుర్లు చెప్పుకుని వాళ్ళమ్మమాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలే ఎప్పుడో 'సెలవు' లో వున్నప్పుడుతప్ప, ప్రతి శనివారం ముంటాట సినిమాకి మాత్రం విడిగా వెళతా రిద్దరూ అంచక్కా ముస్తాబైపోయి.

అనవసరమే; కాని ఇంకా ఎక్కువ వివరాలే సేకరించవలసింది; నా కున్నపాటి కుతూహలంతో. ఇంతకీ నా క్కావల్సిన జవాబులు దొరకనే లేదు.

అవధులు లేని అనుభవం; రాధకి నేనూ, నాకు రాధానూ అయితేనేం—! మంచంమీద ఏటవాలుగా ఏ పుస్తకమో చూస్తూ పడుకున్నా, కుర్చీలో యీదాలాభంగా చేరబడి కూచున్నా, వరండాలో పిట్టగోడ నానుకొని నిలబడ్డా, టేబిలుమీది రేడియో ట్యూన్ చెయ్యడానికి వంగినా—తనుగూడా, తదనుగుణంగా, నాలుగడుగులు జరిగి, దృష్టి నరికట్టే యీ పదహారో వన్నె పడుచుదనం,

రెట్టింపు వయసుగల నా లోనీ, నా అనుభవాన్ని పసికట్టిన రాధ లోనీ కొంత 'కలవరం' తెచ్చిందని వొప్పుకోడానికి నాకు మొహ మాటం లేదు. అవును; స్వల్ప విషయానికి ఎందుకూ, అబద్ధం ?

"మళ్ళీ పంచె కట్టేసుకుంటున్నారూ, బజారికి వెళ్ళమంటూ వుంటేనూ!" అంటూ రాధ వీధిగదిలో కొచ్చింది.

కిటికీ వేపు తిరిగి వున్నవాణ్ణి యిటు చూసేను. రాధ చకచకా కిటికీ దగ్గిరికెళ్ళి నిలబడింది. ఎదురుగుండా సుబ్బలక్ష్మి నిలబడితే ఇటే చూస్తున్నదని గమనించింది,

నాకు నవ్వొచ్చింది.

"నువ్వు మళ్ళీ వొచ్చి లోవుని వ్యవహారం వో కొలిక్కి తెస్తాన్లే-" అన్నాను నవ్వుతూ.

"ఊరుకోండీ – ఏమిటా మాటలు?"

"ఇంతదాకా వొచ్చేకెలా వూరుకోడం? గెల్చేనా, "స్వర్గం!" —మరో నెల్లాళ్ళు అక్కడే వుండిపోమని నీకు లెటర్ రాసేస్తాను. వోడేనా, ఆస్పత్రినించి నీకు టెలిగ్రాం ఎలాగూ వొస్తుంది!"

"ఇదుగో—" అని చెయ్యెత్తి, "నోరు మూసుకుంటారా, లేదా?" అంది రాధ; ప్రణయకోపం నవ్వులోకి మారుస్తూ.

"కానీ, కొంత అనుభవమేనా అవుతుంది!" అని నేను వీపు పట్టినట్టు నటించేను.

రాధ కిటికీ మూసింది.

"కిటికీ తలుపులు

కిర్రున మూసీ

గడగడ పాఠం చదవాలా;

హృదయకవాటం

చర్రున తీసీ

గబ గబ భామనె వేరాలా...? పోనీ నువ్వేచెప్పూ పెళ్ళీడు పిల్లని అలా యువతల వాదిలేసి ఆ భార్యా భర్త లిద్దరూ......? ఏమేనా న్యాయం చేస్తున్నారంటావా, చాసు? ఎంత చాలనుస అ తాతగారి దగ్గర రాజకుమార్తెల కథలు విని పూరుకుంటుంది పాపం ఆ పిల్ల?– నువ్వేన్నీ చెప్పు: నా కష్టంగా ఉందనుమీ, చూస్తూ పూరుకోడం!' అన్నాను సంచి తీసుకుంటూ.

'ఛీ– బొత్తిగా బరితెగించేసేవేమిటీ!' అంది రాధ ముక్కు మీద వేలేసుకుని.

మర్నాడు– అంటే ఆ సాయంకాలం రాధ వెళుతుందనగా పొద్దుకు–

'ఏమండీ రాధమ్మగారూ, గోంగూరొస్తే చెప్ప మన్నారు గదండీ–' అని మెత్తటి గొంతుక వినపడింది. అంత తియ్యటి గొంతుక రేడియోలో అయినా చాలా అరుదుగా వినిపిస్తుంది.

తలుపుతీసేను. ఎదురింటావిడ; సుందరమ్మగారు.

ఆవిణ్ణి నేనంత దగ్గరగా చూడ్డం అదే మొదటిమాటు. అలాగే నిలబడిపోయేను; తప్పుకోవడమే మరిచిపోయి.

ఓ నిమిషం అయ్యేక పక్కకి తప్పుకున్నాను.

సుందరమ్మగారు చాలా సిగ్గుపడిపోయి చీరతాలూకు ఏదో గజం పీవుచుట్టూ తిప్పి ముందుకి తెచ్చుకుంది. ముంజేతిగాజులు గల గలా చప్పుడుచేసి 'లకిలా నవ్వేయి; తళుక్కున మెరిసి.

మొహం పక్కకి తిప్పుకున్నాను.

ఆవిడ తిన్నగా ఇంట్లోకి వెళిపోయి, మిగిలిన రెండుగదులూ చూసీసి, బహుశా స్నానలాదీ మేడగదీ చూసీసి ఇవతలి కొస్తున్నాది.

గాధ కనిపించ లేదన్నమాట.

"ఏమా ఆవిడ లేర్టండీ, ఇంట్లోనూ—?" అందావిడ; మధ్యగది ద్వార కవతల నించొని.

"[illegible]!?" అన్నాను.

"మంచివారే—ఇంకా నయం!" అని నవ్వుకుంటూ వీధి తలుపుతీసి వెళిపోయింది సుందరమ్మగారు.

కొన్ని క్షణాలు పరధ్యానంగా వూరుకున్నా — ఆవిడ మాట తర్వాత వేరే చప్పుడేమీ అవకపోడంవల్ల, ఆవిడ గొంతుక మరిచి పోవాలని కిష్టంలేనంత మృదువుగా వుండడంవల్ల—ఆ మాట మళ్ళీ మళ్ళీ వినిపించి, ఆలోచన రేపింది.

"మంచి వారే— ఇంకా నయం!" నా ఒళ్లు పులకరించిం దెందుకో

రాధ పెరట్లోంచొచ్చిన సద్దైంది.

నాకు ఒంటరిగా ఉండ బుద్ధెయ్యలేదు. సుందరమ్మగారన్న మాట మనస్సుని కెలుకుతోంది: వొద్దన్నా మానక. దాంట్లో చాలా అర్థమో సూచననో ఉన్నట్టుంది. మధ్యగదిలోకి వెళ్ళేను. రాధ కాళ్ళూ చేతులూ కడిగేసుకొని స్నానాల గదిలోకి వెళదామని గాజులు, చీరా అవీ బుజమ్మీద వేసుకుంది; జెడపిన్నులూ, రిబ్బన్లూ తీసి టేబిలుమీద పెట్టుగుంటోంది.

"నీకోసం సుందరమ్మగారొచ్చిందే—" అన్నాను.

"ఏరీ—?" అంది రాధ, నా వెనక్కి తొంగిచూస్తూ.

"ఇంకా యెక్కడుందీ? అప్పుడే వెళిపోయింది. నువ్వు గోంగూర అమ్మొస్తే చెప్పమన్నావుట. వాళ్ళింటోదింపేడు, బస్తా ... మీ వాళ్ళింటికి పట్టి గెళదామనా?"

రాధ నాకు చెప్పకుండా ఎదురింటికి వెళ్ళింది ... ...

— వాళ్ళ మేడమీది వాటా ఖాళీ అయిందిట, దాంట్లో

కావాలంటే వెళ్ళొచ్చునని చెప్పిందట, సుందరమ్మగారు. 'మీరు వుంటున్న యింటి ఆయన వాళ్ళమ్మాయీ అల్లుడూ కాశ్మీర్నించి వస్తారంటూ ముందు యిల్లు కాళీచేస్తే బావుణ్ణని అంటున్నాడు. పది హేను రోజులై రాధ ఆవిడతో చెప్పి వుంటుంది అనుకున్నాను.

రాధ వాళ్ళక్కయ్య మరిది పెళ్ళికి వెళ్ళింది. ఆ మర్నాటి ఆదివారం నేను సామాన్లు ఎదటింట్లోకి మార్పించేను.

• • •

రెణ్ణెల్లయింది,

'రెణ్ణెల్లంచి దగ్గిరే గదాని మా అన్నయ్యగారింటికి మూర్తం వేసుకొని వెళ్తా, ఇంక రావాలనుకున్నా రావడం పడదు; అక్కడే వుండి పోతాను—' అని రాధ వెళ్ళే ముందు చేసిన హెచ్చరిక సత్యంగా అయిపోయింది. పెళ్ళి ఏనాళ్ళో వేడుకలూ అయిపోయాయి, వాళ్ళన్నయ్యగారింటికి వెళ్ళేక రాసిందో ఉత్తరం – వెళ్ళేను సుమండీ అంటూనూ.

మళ్ళీ యిప్పుడు—' బాబిగాడు నోటికొచ్చిన కబుర్లూ చెబుతూ ఏడుకొంటున్నాడు. నాన్నగారి దగ్గిరికి తీసికెళ్ళవేమిటని నన్ను సాధిస్తున్నాడు. పాపం వాడికి మిమ్మల్ని చూడాలనుంది. సెలవులేగదు; ఓ మాటు బైల్దేరి రండి. ఈ నెల్లాళ్ళూ వుండి యిద్దరం వెళ్ళిపోదాం. ఆ గుంటూరు ఎండలూ హోటలు మెతుకులూ మీకసలే పడవు. ఇక్కడ చల్లగా వుంది. మా అన్నయ్య మిమ్మల్ని రమ్మని మరీ మరీ రాయమన్నాడు. వొచ్చేటప్పుడు ఎక్కడేనా దొరికితే ఓ మణుగు గోంగూర ఓ వంద నిమ్మకాయలూ పట్టుకురండి. వెంటనే వొస్తారు గదూ—' అంటూ ఉత్తరం.

నాకు కడుపులో తిప్పినట్లయింది. ఇంకా నెల్లాళ్ళు! ప్రశాంతంగా వుంది: యిప్పటికేను. పోనీ విశాఖపట్నం వెళ్ళినా బావుణ్ణు

"ఏరా ఆవిడ లేర్నండీ, ఇంట్లోనూ—?" అందావిడ; మధ్యగది ద్వారం పక్కల నించొని.

"ఉందాలే!?" అన్నాను.

"మంచివారే—ఇంకా నయం!" అని నవ్వుకుంటూ వీధి తలుపు తీసి వెళ్ళిపోయింది సుందరమ్మగారు.

కొన్ని క్షణాలు పరధ్యానంగా వూరుకున్నా — ఆవిడ మాట తర్వాత వేరే చెప్పుడేమీ అవకపోడంవల్ల, ఆవిడ గొంతుక మరిచి పోవడాని కిష్టంలేనంత మృదువుగా వుండడంవల్ల—ఆ మాట మళ్ళీ మళ్ళీ వినిపించి, ఆలోచన రేపింది.

"మంచి వారే— ఇంకా నయం!" నా ఒళ్లు పులకరించిందెందుకో

రాధ పెరట్లోంచొచ్చిన సద్దైంది.

నాకు ఒకటిరిగా ఉండ బుద్ధెయ్యలేదు. సుందరమ్మగారన్న మాట మనస్సుని కెలుకుతోంది: వొద్దన్నా మానక. దాంట్లో చాలా అర్థమో సూచననో ఉన్నట్టుంది. మధ్యగదిలోకి వెళ్ళేను. రాధ కాళ్ళూ చేతులూ కడిగేసుకొని స్నానాల గదిలోకి వెళదామని గాజులు, చీరా అవీ బుజమ్మీద వేసుకుంది; జెడపిన్నులూ, రిబ్బన్లూ తీసి టేబిలుమీద పెట్టుగుంటోంది.

"నీకోసం సుందరమ్మగారొచ్చిందే—" అన్నాను.

"ఏరీ—?" అంది రాధ, నా వెనక్కి తొంగిచూస్తూ.

"ఇంకా యెక్కడుంది? అప్పుడే వెళ్ళిపోయింది. నువ్వు గోంగూర అమ్మొస్తే చెప్పమన్నావుట. వాళ్ళింటోదింపేడు, బస్తా ... మీ వాళ్ళింటికి పట్టి గెళదామనా?"

రాధ నాకు చెప్పకుండా ఎదురింటికి వెళ్ళింది... ...

— వాళ్ళ మేడమీంచి వాటా ఖాళీ అయిందిట, దాంట్లో

కావాలంటే దిగొచ్చునని చెప్పిందిట, సుందరమ్మగారు. మేం వుంటున్న యింటి ఆయన వాళ్ళమ్మాయీ అల్లుడూ కాశ్మీర్నించి వస్తారంటూ మేం యిల్లు ఖాళీచేస్తే బావుణ్ణని అంటున్నాడు, సది హేను రోజులై. రాధ అవిడతో చెప్పి వుంటుం దనుకున్నాను.

రాధ వాళ్ళక్కయ్య మరిది పెళ్ళికి వెళ్ళింది. ఆ మర్నాటి అదివారం నేను సామాన్లు ఎదటింట్లోకి మార్పించేను.

• • •

రెణ్ణెల్లయింది,

'అక్కణ్ణించి దగ్గిరే గనక మా అన్నయ్యగారింటికి మాత్రం వెళిపోతున్నా, ఇంక రావాలనున్నా రావడం పడదు; అక్కడే సెటిలైపోతాన్లే—' అని రాధ వెళ్ళే ముందు చేసిన హెచ్చరిక వృథా అయిపోయింది. పెళ్ళి ఏనాళ్ళో వేడుకలూ అయిపోయి. వాళ్ళన్నయ్యగారింటికి వెళ్ళేక రాసిందో ఉత్తరం – వెళ్ళేను సుమండీ అంటూనూ.

మళ్ళీ యిప్పుడు—' బాబిగాడు నోటికొచ్చిన కబుర్లూ చెబుతూ ఆడుకొంటున్నాడు. నాన్నగారి దగ్గిరకి తీసికెళ్ళవేమిటని నన్ను సాధిస్తున్నాడు. పాపం వాడికి మిమ్మల్ని చూడాలనుంది. సెలవు లేగద; ఓ మాటు బైల్దేరి రండి. ఈ నెల్లాళ్ళూ వుండి యిద్దరం వెళిపోదాం. ఆ గుంటూరు ఎండలూ హోటళ్ళ మెతుకులూ మీ కసలే పడవు. ఇక్కడ చల్లగా వుంది. మా అన్నయ్య మిమ్మల్ని రమ్మని మరీ మరీ రాయమన్నాడు. వొచ్చేటప్పుడు ఎక్కడేనా దొరికితే ఓ మణుగు గోంగూర ఓ వంద నిమ్మకాయలూ పట్టుకురండి. వెంటనే వొస్తారు గదూ—' అంటూ ఉత్తరం.

నాకు కడుపులో తిప్పినట్టయింది. ఇంకా నెల్లాళ్ళా! ప్రాణాంతకంగా వుంది: యిప్పటికేను. పోనీ విశాఖపట్నం వెళ్ళినా బావుణ్ణు

గాని జూన్లో డిపార్ట్‌మెంటల్ టెస్టొకటి ఉంది. అదీగాక మా బావ గారింట్లో నెల్లాళ్లుండడం అంటే మాటలు గాదు. కోపం వొచ్చి ఏదో రాసేశాను.

—ఈ యింట్లో దిగిన ముహూర్తం యెలాంటిదోగాని ఫలితం మాత్రం బావులేదు. ఈ మేడమీది గదులూ, వొట్టివేళ్ళ తడకల గాలి, వెనకవేపుని రెండే రెండు మంచాలు పట్టే డాబా, దాని మీదికి జెబర్దస్తీగా యెదిగిన వేపచెట్టూ, దేనికి కిందికి దిగక్కర్లేని సౌకర్యాలూ. రాధ అనుభవించి ముచ్చట పడవలసింది; ఇంకా అడుగేనా పెట్టలేదు. ఎన్నేళ్ళొచ్చినా, రాధకి 'పుట్టింటి జబ్బో' నాకు 'రాధజబ్బో' వొదలవుగాబోలు! పుట్టింటికి వెళితే నెలల్తరబడి వుండిపోయి ఉత్తరాలూ, కబుర్లూ, ఆఖరికి టెలిగ్రాములూ లక్ష్యపెట్టదు, రాధ. అది లేకుండా నాకు తోచదని బాగా తెలుసుని, అయినా ఏమిటో, వెళితే వెనకాతలవెళ్ళి తీసుకురావలసిందేగాని తనంతట తను కదిలిరాదు. ఈ వేసంకాలపు తియ్యటి రాత్రిళ్ళు, యీ వొట్టివేళ్ళ తడకల, వేపచెట్టు—గాలులూ ఇలా దండుగైపోతున్నాయని రాధకి ఉత్తరంలో రాసినా పట్టించుకుంటుందా? ఆ మాటకొస్తే ఏ కాలంలోమట్టుకు రాధని విడిచి వుండగలను గనక!

సెలవులూ! కాలక్షేపం లేదు. పరిక్ష లైపోయేయి, ట్యూషన్ కుర్రాళ్లూ లేరు! పుస్తకాల్తో ఎంతకని గడపడం? ఎటూ వెళ్ళే అలవాటు లేదు. సినిమాకి వెళ్ళాలన్నా రాధ పక్కనుండాలి. ఏం తోచక ఇంట్లోనే అటూ ఇటూ తిరగడం వ్యాపకమైపోయింది...

— వీధివేపొచ్చి మెట్ల గోడ పట్టుకు నించుంటే ఎదురుగుండా సుబ్బులక్ష్మి తన చురుకు చూపుల్తో ప్రత్యక్ష మౌతుంది. ఆ పిల్ల కళ్ళల్లో మెసిలేదాన్ని కాంక్ష కాదనడానికి నేను తెగించలేను.—ఆ చిలిపి వయసులోనే, రాధ నాకు భార్య అవడమూ; అయిపోడమూనూ. మౌగ్ధ్యం వున్నా మౌఢ్యం లేకపోడమూ—

సందర్శించి తప్పించుకుందికి నేను బియ్యూడీ నెపంవేసి రాజమండ్రి వెళ్ళిపోడమూ, రాధని నానాత్రిక్కులూ వేసి అక్కడికి రప్పించుకోడమూ, 'కార్యం' కాకముందే అకార్యం చెయ్యడానికి తొందర పడిపోడమూ — ఆ నూతనత్వంలో తన్మయం అవన్నీ - ఆ పిల్ల తీవ్రదృక్కుల్లో రూపంపొంది వొద్దన్నా జ్ఞాపక పథాన్ని వెంటాడుతున్నాయి; ఎప్పటికప్పుడు.

—గాలికీ వెలుతురుకీ కిటికీదగ్గర కుర్చీవేసుకుని పుస్తకమేదేనా తీసుగుంటే - ఇదివరకు మేం ఉండే ఎదటింటి మేడమీద కాశ్మీర్నించి వొచ్చిన ఆ [illegible]టూయున కూతురూ అల్లుడూ, మేం ఉపయోగించిన గదినే సింగారంగా శృంగారించి శృంగారాన్ని రంగరిస్తున్నారని స్ఫురించి చెప్పకూడని, చెప్పలేని భావం కలిగేది. మధ్య నాకెందుకీ 'యిది'?... అని నేను ప్రశ్న వేసుకోడమూ, అదేదో అన్యాయమైన ప్రశ్నలా అనిపించడమూనూ.

—ఇహా, వెనక డాబావేపొచ్చి - స్నానం చేస్తున్నా, బట్టలారేసుకుంటున్నా, సాయంకాలం నీ రెండకి చక్కటి కవిత్వంతెచ్చి చదువుకొంటున్నా, వెన్నెల్లో పట్టెమంచమ్మీద పరుపేసుగోకుండా పడుకున్నా, వేపచెట్టాకులు గలగలారాలి గిలిగింతలుపెట్టి తెలివి తెప్పించేదాకా కూడా - కనపడొద్దనుకున్నా కనబడేది - ఇంద్రధనస్సులో రంగుల్లా, ఎప్పటికీ నూతనత్వం వొలికే మా ఇంటావిడ క్షమించండి; మా యింటి గలావిడ!

డాబా కిటువేపున కిందనున్న మెల్లాలోనే గడిచిపోతుంది ఇంచుమించు; సుందరమ్మగారి దినచర్య అంతానూ. అక్కడి క్కొంచెం దూరంగా పెరటివేపుకి వాళ్ళ కొళాయి ఉంది వాళ్ళకంటూ వేరే బాత్రూమ్‌లేదు. వాకిట్లోకి బకెటూ, బిందీ పట్టితెచ్చుకుని అవతలి తలుపువేసుకుని చెయ్యాలి, స్నానం. ఆ పక్కనే జాఫరీ అడ్డం కట్టుకున్న వరండాలో వంట, భోజనాలూ, రాత్రి పడుకోనే

టుందుకు యీ వాళ్ళొక మంచం తెచ్చుకుంటుంది సుందరమ్మగారు. అందమే ఆనందమైతే, ఆనందమే బ్రహ్మమయితే, సుందరమ్మగారు— వాళ్ళ నాన్నగారికి తెలిసిందో ఆవిడ కాపేసు కట్టాలని!— కేవలం భగవత్స్వరూపమై వుండాలి. నాకేం తెలుసును? నా పిల్లగాదు; ఎదురుగా కనిపించేదాన్ని కుదురుగా కదిలించేదాన్ని మరిచిపోడం——

ముప్ఫయ్యేళ్ళు వెళ్ళేయి, సుందరమ్మగారికి. వెళితేనేం గాక. పచ్చటి ఛాయ పుష్టయిన నున్నటి వొళ్ళూనూ ఆవిడిది. తెలిసీ తెలియని వయసులో — ఏ పదమూడోయేటో — పెళ్ళయితే పదహేనోయేట దిగిన సద్యఃఫలం సుబ్బలక్ష్మి. ఆ తరవాత మళ్ళీ ఆవిణ్ణి అలాటి యిబ్బంది పెట్టకుండా వుంచిన వాళ్ళాయనకి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు (ఆయన్ని నేను పరిచయం చేసుకోలేక పోయినాను.)

అలాటి నాజూకైన మనిషి – అంత తీరుగా ముస్తాబై పోయిం డన్నా, కూతురు ఏమాత్రం అశుభ్రంగా వున్నా ఓర్చలేకపోయిం దన్నా, మొగుడంతటివాణ్ని కేవలం లెఖ్ఖ ప్రకారం నడిపించుకుం దన్నా నాకేమీ ఆశ్చర్యం లేదు; ఎంతో అంత మెచ్చుకున్నాను. భూమికి జానెడెత్తేవుండి, అయితే రోళ్ళలాగా, లేకపోతే శవాల్లాగా అయిపోయి, అన్నివేపులా గిడసల్లా వేళ్ళాడుతున్న పిల్లల్తో, ఎవళ్ళ కోసమో బతుకుతున్నట్టు కనబడే ఆడవాళ్ళని నేను చాలా సంసారాల్లో చాల మందిని చూశాను. వాళ్ళ దృష్టిలో శుభ్రంగా వున్న స్త్రీలంతా వేశ్యలు, శృంగారం మహా పాపమూనూ. వాళ్ళకి నా నమస్కారం. ఎందుకంటే వాళ్ళు సుందరమ్మగార్ని కనిపెట్టి పెంటాడి మార్చేసేటంత అన్యాయానికి వొడిగట్ట లేదు: ఎలాగో నా కావిణ్ణి మిగిల్చేరు అంతే చాలు... ...

సుందరమ్మగారొచ్చింది. మంచంమీద చెయ్యాన్చుకొని ఏటవాలుగా శేషతల్పశాయిలా పడుకున్నవాణ్ణి తగుమాత్రం సర్దు

కుని, మొహం ప్రసన్నంగా చేసుకొని, బుజ్జగింపు గొంతుకలో ధ్వనిస్తూ "ఓ హెూహెూ, ఏమిటివాళ ఇంత మంచిరోజు! మీరే వొచ్చారే - — కూచోయీ ?" అన్నాను.

"మీకేమేనా న్యాయంగా వుందా? ఏదో సంసార్లూ మంచి వాళ్ళూ గదాని యిల్లిచ్చేను. ఇల్లాల్ని పుట్టింటికి పంపించేసి వొక్కళ్ళూ వుంటారనుకోలేదు. ఇంత స్వల్పబుద్ధులనిన్నీ అనుకో లేదు, మీకేం, యివాళుంటారు, రేపోతారు. దానికి బుద్ధిచెప్ప వలిసిందీ పోయి, అమాయకురాల్ని జేసి నిష్కారణంగా పిల్లదాన్ని చెడగొడుతున్నారు." అందావిడ, దీనంగా.

నేను వుక్కిరి బిక్కిరయిపోయేను. ఇంతవరకూ వొస్తుందని కలగన్నానా? అయినా చెప్పుకోడానికి నా కంతగా మంచి సమయం కనపళ్ళేదు. "అబ్బే, పిల్లదాంతో నాకేం పనండీ! నేనటు వేపు చూడ్డమే మానుకున్నాను!" అన్నాను.

వీపుమీద రెండోమూడో దెబ్బలు పడ్డట్టున్నాయి. — "ఒరే ఒరే— ఏమిట్రా నువ్వు? — పట్టపగలు నిద్దరపోడమె గాకుండా పలవరింతలు గూడానట్రా? లే లే-యీపాటికి చాలుగాని!"

ఉలిక్కిపడి చూసేను ఉక్కిరిబిక్కిరై లేచేను. సుందరమ్మ గార్లేరు ... నిదపోతూ కలా పలవరింతలూనా? శ్రీరాం వొచ్చి లేపుతున్నాడా? బాధగా వుంది: చిత్రంగా వుంది.

శ్రీరాం చిన్ననాటి స్నేహితుడు. హైద్రాబాదులో పని, వాడికి. వాళ్ళత్తవారు గుంటూరు. కవిత్వం రాస్తూ వుంటాడు కూడానూ.

"ఏమిట్రా కథ?" అని మళ్ళీ పలకరించాడు శ్రీరాం.

"—నువ్వెప్పుడొచ్చేవు? ఈ ఎండలో వొచ్చేవేం" అన్నాను కూడదీసుకుంటూ,

"మా శ్రీమతి చిరంజీవులూ యిక్కడే ఉన్నార్రా. సరే గనాని యీశ్వూరు టి. డి. సి. ఆఫీసు ఇన్‌స్పెక్షనుఉంటే ప్రోగ్రాం వేయించు కొచ్చేను. రావడమేమో పొద్దున్నే వొచ్చేను. మా మామగారిల్లు తాళం వేసున్నది. ఏ మంగళగిరో, కాకానో వెళ్ళుంటారు గదాని, మళ్ళీ ఆఫీసులో కనపడి వెళ్ళేను. అప్పుడు చెప్పేరు, పక్కింటాయన తిరుపతిలో ఎవరికో పెళ్ళి, అక్కడికి వెళ్ళేరంటూనూ. ఇహతప్పదని మీ యింటికి వచ్చేశాం. నువ్వు అయింట్లోగనూ, ఉండేవాడివి!— బ్రహ్మచారి బతుకే అఘోరిస్తున్నావూ ?"

చుట్టూ చూసేను. పెట్టే బెడ్డింగూ ఫ్లాస్కూ — సరంజామ అంతా వొచ్చింది. ఆ మూల పెట్టించాడు. రాధరాసిన ఉత్తరమూ జవాబుగా నేను రాసింపీ ఎగిరి అక్కడపడ్డాయి. వీడు చూసే వుంటాడు; అనుకున్నాను.

'జవాబు చెప్పవేమిటి ! మిట్టమధ్యాన్నవప్పుడు నిద్దరేమిటి, ఆ కలేమిటి, అపలవరింతలేమిటి! నాచెవిని కూడా పడి— పదినిముషా లైంది నేనొచ్చి. ఏ చప్పుడుచేసినా లేవడంలేదు. నువ్వు. ఉండుండి స్పీచి మొదలెట్టేవు. ఇహ అది వింటూ కూచోడం బాధగా వుంటుం దని లేపేను—'

'ఫోంచేశావా ?'

'చేసేను. ఇంకా వెర్రివెధవప్రశ్నలు మానలేదునువ్వు. అసిగెయ్యి గబగబా. ప్రయాణం బాగుందా, కులాసాగా వున్నావా, పిల్ల లెందరూ — ఇప్పటికి నీకు తృప్తిగా వుంటుంది — నీ కొచ్చిన కలేమిటి, అందులో హీరోయిన్ ఎవరూ అని అడుగుతూ వుంటే అవన్నీ ఎందుకురా యిప్పుడూ ?'

మొత్తంమీద మర్నాటి సాయంకాలం లోపుని కూపీతీసేడు శ్రీరాం. సుబ్బలక్ష్మినీ సుందరమ్మగార్నీ చూపించేను కూడానూ. ఆ రాత్రి అన్నంతిని పడ్డాం చర్చలో.

"ఏమైనా అనుభవాలూ అవస్థలూ కంప్లీటు చేసేవుట్రా మరి?" అన్నాడు శ్రీరాం.

'అంటే?'

"అంటే, రోమాంటి, నీ మొహం! – నీ ఎదురుగుండా ఏ క్షణ పాట్నో అజాగ్రత్తగా శృంగారచేష్ట చేసిన ప్రతీ ఆడదీ నీకు వశమై పోతుందనుకున్నావుట్రా? దానికెంత తతంగం వుంది! ఎన్ని నిచ్చెన్లు, ఎన్ని పాములు! అసలు అవస్థలే వున్నాయిగదుట్రా, వినుగేసినన్ని! చూడ్డం, దగ్గిరిగా చూసుకోడం, మాటాడుకోడం, స్పృశించుకోడం, వాళ్ళ ఇష్టమైన విషయాలమీద చర్చా, ఇలాటివి ఎన్నున్నాయి, ఎంత కథ! ఇవ్వి అనుభవించి కొసకి వెళ్తేగన, శృంగారానికి పరాకాష్ఠ అయిన పరకీయానుభవం ప్రాప్తించడం! అంతేకాని అణాబిళ్ళ కూరకొన్నట్టూ పదిరూపాయలుపెట్టి పకుచ దాన్ని కొనుక్కున్నట్టూ సుళువనుకున్నావుట్రా?"

"ఏమో, నాకవన్నీ తెలియవు. అనుభవానికి యనాలిసిస్ ఏమిటి! సిట్లో యీ దే వాళ్ళందరికీ ఆర్కిమిడిస్ సూత్రం నోట కుందని తెలియాలా?

'ఇదొక పోటీలా వుందిరా; వీళ్ళిద్దరికీనూ. వీధిలో కూతురూ, పెరట్లో తల్లీ... మంగళారం రేడియోలో గంటసేపు పొస్తాయిగదా, తెలుగుపాటలు! రాత్రి ఎనిమిది కాకముందే భోంచేసి వచ్చేస్తుంది సుబ్బలక్ష్మి, కిందవాటాలో ఉన్న వాళ్ళ చిన్నబ్బాయిని తీసుకుని, ఆ కుర్రాడు యీజీచైర్లోనూ, సుబ్బలక్ష్మి పేము కుర్చీలోనూ, నేను మంచంమీదనూ. కొంతసేపు వున్నట్టుండి ఆ కుర్రాడు కుర్చీలోనే నిద్దర పోయీవాడు. అప్పుడు చూడాలి. సుబ్బలక్ష్మి వుషారు ఓ పైట సర్దేసుకోడం గాదు: ఓ పక్క తాళం వెయ్యడం గాదు: కూడా పాడడంగాదు: మధ్యమధ్య - అబ్బా, ఎంచి పాటండోయ్: అంటూ అరుపులూ గెంతులూ గాదు. మత్తెక్కినట్టు వుంటుంది, ఆ గంటానూ. నేను తనవేపు ఎప్పుడు చూస్తానా అన్నట్టు నావేపే

చూస్తూ కూచునేది—నేనుచూడగానే ఆ పిల్ల నవ్వీలాటి నవ్వు మంగి అనుభవమున్న సినిమాస్టార్లకి చేతకాదు. నువ్వెన్ని చెప్పారే—అనుభవానికి అనుభవమూ, కట్టుబాటుకి కట్టుబాటూ వున్ననాకు, — చిన్న పిల్ల — ఏదో సరదా, అని సరిపెట్టుకుందికి వీల్లేకుండా ప్రవర్తిస్తుంది. అంత ఆరితేరిపోయింది, కవ్వించడంలో ఆ పిల్ల!"

"ఇదంతా నీలో వెడే నేమో!" అన్నాడు శ్రీరాం చల్లగా.

"సరే; అవలావుంచు. రెణ్ణెల్లయింది గదూ. అద్దె పుచ్చుకోమని కూతుర్ని పంపదు, సుందరమ్మగారు. అద్దె పుచ్చుకోడానికే గాదు; బజారులో కాస్త మొగాడు వెళ్ళి చెయ్యవలసిన పనుంటేచాలు; డబ్బు పుచ్చుకు చక్కావచ్చి మాంచి గుంభనగా వుర్కాయిస్తుంది. ఆవిడకి తెలుసును; ఆవిణ్ణిచూస్తే మొగాడు పిచ్చెత్తి పోతాడని. నా పుట్టుకనాకు, ఆవిడ గొంతుకలోంచి మేష్టారూ, తమరు తొందరగా బ్రహ్మహత్య చేసుకుంటారా" అని వొచ్చినాసరే, "ఈ మిఠాయితినరూ మీ కోసం చేసేనూ," అని వినిపిస్తుంది. మనకి యిష్టమైన వాళ్ళు మన్ని పేరుపెట్టి పిలుస్తే హాయిగా వుంటుంది. అందరికన్నా మనకి భార్యలంటే ఇష్టమైనా వాళ్ళు మన్ని పేరుపెట్టి పిలవడానికి వీల్లేదు, ఏం ఖర్మో! ఆవిడ నన్ను నోరారా పేరెట్టి పిలవడమూ నేను కరిగి పోవడమూ నా కొక విశిష్టమైన అనుభవం.—ఇహ—ఏదో సందర్భం చూసి చేతికే అందిస్తుంది డబ్బు; తన కేదేనా తెమ్మని పురమాయించి నప్పుడు. నేనిచ్చినా చేత్తోటే పుచ్చుకుంటుంది. అక్కడికీ నేనంటూనే వుంటాను; అలా బల్లమీద పెట్టండీ అని. కాయితాలు గదండీ, ఎగిరి పోతాయి, అంటూ చేతిలో పెడతుంది. యధాశక్తి చెయ్యి తగిలిస్తుంది. వెళ్ళేటప్పుడు వెనక్కితిరిగిన మనిషల్లా ఒక్కసారి పక్కకితిరిగి — మర్చిపోరుగదూ! అంటుంది. నేను మరిచిపోనని ఆవిడికి తెలీకకాదు. పక్కవాటుగా చూడాలి, నేనావిణ్ణి! ఆ అవకాశం యిచ్చి మరీ వెళుతుంది.—ఇంతెందుకు? ఈవిణ్ణి చిన్నతనం

లోనే చూసే అదృష్టం లేకపోయిందే అని విచారం కలుగుతుందిరా, అప్పుడప్పుడూ ...'

శ్రీరాం నవ్వేడు. 'మొత్తంమీద మంచి ఏకాంతంలో పడిందదూ. ఇంతకీ తల్లా, కూతురా, నీ నాయిక? ఎవరితో 'ఏర్పాటు' చేయిస్తున్నావు, కథ?'

'లేదురా, మాటవరసలోనే వుందింకా—'

'పోనీ మాటవరసకే చెప్పు, ఏదో ఆనందిస్తాను.'

'నువ్వుచెప్పూ. అందానికీ వయసుకీ పోటీ. దేన్ని ఎంచుకోవాలంటావు?'

శ్రీరాం మళ్లీ నవ్వేడు. 'వయసు వయసంటున్నావు, వయసు గురించి నీకేమిటి తెలుసును?'

'తెలిసేదేమిటి?— కూతురు పదహారేళ్ళ పడుచు, తల్లి ముప్ఫయ్యేళ్ళ ప్రౌఢ!—'

'అబ్బో అబ్బో!—వాళ్ళ వయసులు గాదోయ్, నేనడిగింది! శృంగారానికీ వయసుకీ సంబంధం ఎంతవరకు?... .. నీ కిందులో ఏబీసీడీలు కూడా తెలియవురా,! ఇరవైఏళ్ళ లోపుని శృంగారమేమిట్రూ, ఇరవై దాటితేకే, ఏదైనానూ.'

'ఆ మాట నీ చేత అనిపిద్దామనే చూస్తున్నాను.' అన్నాను. '—నిజానికి సుబ్బలక్ష్మిమీద నా కిప్పుడున్నది పితృభావమేగాని మరోటిగాదు.' అని చెప్పుకున్నాను.

'తెలివైనవాడివే, ఎలాగయితేనేం; పెళ్ళికానిపిల్లతో అయితే అదో లేనిపోని తంటాకూడానూ.' అని శ్రీరాం ఆపలించాడు.

● ● ●

పదిరోజులు గాలేదు. అంతకి ముందు రోజుని రెండో ఆట సినిమాకెళ్ళి ఆలస్యంగా వొచ్చి నిద్దర పట్టక నానా అవస్థా పడ్డంవల్ల గాబోలు, పొద్దున్న ఎనిమిదైతేగాని లేవలేకపోయేను.

ఆపాటి వేళకి రోజూ పళ్ళు తోముకుని స్నానం చేసేసి కాఫీ పుచ్చుకుని, ఈజీచైర్‌లో కూచుంటాను. ఆవేళ బ్రష్‌మీద పేస్టు వేసుకుని వెనక డాబామీదికి వెళ్ళాను. బద్ధకం ఇంకా వొదల్లేదు.

అప్రయత్నంగా కింది మెల్లాలోకి చూసేను. అక్కడ నా క్కనపడిన దృశ్యం వొక్కసారి మత్తు వదలగొట్టింది.

వెయ్యి కిరణాలు చిమ్ముతూ పరుచుకుని వుదయిస్తున్న సూర్యుళ్ళా, నునుకాంతితో, దగ్గర వర్షాలు సూచిస్తూ విశాలమైన గుడి కట్టిన చందమామలా నిండైన నున్నని శరీరంతో, సుందరమ్మగారు నగ్నంగా తలంటుకుంటూ కనిపించింది.

పురుషుడెవరో తన దేహాన్ని అనాచ్ఛాదిత స్థితిలో చూస్తున్నాడని మూసివున్న కళ్ళకికూడా ఎలా స్ఫురించిందో — ఏమో — ఒక్కసారిగా ముడుచుకుపోయి, అటువేపు తిరిగిపోయింది, కూచుని, సుందరమ్మగారు.

'నీ గురుభాస్వజ్జఘనమ్ము క్రొమ్ముడియు మాకుం జాలవే, గంగ కద్దరి మేలిద్దరి కిడునుం గలవ యుద్యద్రాజ బింబాననా—?' అని ఆవిడకి వినిపించేలా చదివి ఎందుకో అక్కడ వుండలేక అలాగే వెళిపోయా నింట్లోకి.

పనులన్నీ ముగించుకుని ఆలోచనలో పడ్డాను. డిపార్టుమెంటల్ టెస్టు నెల్లాళ్ళుంది ఇంక. ఆ వూసే వొద్దనుకున్నాను. వెలిగిపోయిన వెయ్యిదీపాలూ ఒకే వస్తువుని చూపిస్తున్నాయి. దాన్ని హస్తగతం చేసుకోవాలని తీర్మానించి ఉపాయాన్వేషణ చేస్తున్నదీ మంత్రివర్గం.

నోటికి పాటలు పాడమనీ, చేతికి లేఖలు వ్రాయమనీ కళ్ళకి అందాన్ని దిద్దుకోమనీ — యిలా — అన్ని ఇంద్రియాలకూ తలా ఒక ఆజ్ఞ ఇచ్చేవాడా అయిపోతున్నాను. కాలం నిల్చిపోయినట్టు గడుస్తోంది. ఆకలిదప్పుల కతీతమైన క్షుత్పిపాస లేవో నరాల్లో

ఆపలేని వేగంతో ప్రవహిస్తున్నాయి. ఒంట్లో పేరుకొంటున్న వేడికి బైట ఎండవేడి తెలియడంలేదు. తీసిన పుస్తకమల్లా శృంగార రస కావ్యంలా గోచరిస్తోంది.

హఠాత్తుగా గుమ్మం దగ్గిర చప్పుడైంది. తలెత్తి చూసేను. సుందరమ్మగారు! ఈమాటు నిజంగానే ఒచ్చింది. కాని ఈ వేష మేమిటి?—అయితేనేం? ఎప్పటి చక్కదనమే!

కప్పేస్తున్నకొద్దీ మరింత ప్రస్ఫుటంగా కనబడ్డానికి వెనకాడని అవయవాల్ని మెత్తటి ఆ నారచీరతో కప్పేద్దామని వ్యర్థప్రయత్నం చేస్తోంది సుందరమ్మగారు.

"ప్రాణాంతకంగా వుందిమొర్ర ఈ కాకుల్తో – వెండి గిన్నె యెత్తుకొచ్చింది—పోయి తీసుకుంటానందో య్—" అంటానిది, లోప లికి దారితీస్తూ.

"అవశ్యం – ఉండండి నేనూ వొస్తాను. పట్టుకు పారి పోయిందో ఏమిటో యీ పాటికి –" అంటూ వెళ్ళాన్నేను.

వెనక డాబామీద – పేరుకుపోయిన నెయ్యి సహాంబాకా వున్న చిన్న వెండిగిన్నొకటి ముందుంచుకొని—కాకాసురుడు కొసిరి కొసిరి భక్షిస్తున్నాడు... ఎందుకో, సృష్టిలో పిపీలికాది బ్రహ్మ పర్యంతం యీ పరధనాపేక్ష!

ఒడుపు చూసి కాకిని బెదిరించేను. సందట్లో గిన్నొదిలి కాకి తుర్రుమంది. నేను తీశానది.

ద్వారందగ్గిర నిలబడి సుందరమ్మగారు చిరునవ్వు నవ్వుతున్నది. నేను మంచుముద్దలా అయిపోయి కరిగి నీరూ అయిపోతున్నాను.

"ఓ పట్టాన చిక్కదండీ – కాకి చేతపడితేనూ." అంది. సుంద రమ్మగారు; వీణమీటినట్టు.

'అంతా మన్లోనే ఉంచండి. జాగర్తగా తిరిమేస్తే గిన్నెవూసు మరిచిపోతుంది. తొందరపడితే గిన్నె పట్టుకు పోతుంది.'

గిన్నె చేతి కందించబోయినాను.

'అట్టా వుంచండి ...' అంవావిడ.

నేను పొడిగా నవ్వేను. 'సుడి గట్టుకున్నా రేమిటండోయ్?'

'అవునండీ — యివాళ ద్వాదశిగా .. ఏమిటి రాధమ్మగారు పెద్దక్యాంపే వేసేసిందే!'

'మరేనండీ, మా చెడ్డ బాధగా ఉంది—'

'ఉత్తరమేమన్నా వేసిందా?'

'ఆఁ నన్నే రమ్మని రాసింది.'

'ఇహనేం పొండి!— అడ్డం లేవండి, వెళ్ళాలి.'

వెళ్ళింది... ...

'సుందరమ్మగారూ, నన్ననుగ్రహించరా?'

'మీరు సరే నంటారనే, యిలా కాచుకొనున్నాను ...'

'నా ఉద్దేశం మీకు తెలుసును. మీరేమంటారో నాకు తెలుసు. ఇంకా ఈ ఆలస్యం, ఈ కత్తిలేనికోతా ఎందుకూ? చేతలోనేగాని మాటల్లో చెప్పుకోలేని బాధ యిది. బాధపెడుతూ, బాధ పడుతున్నానని గమనిస్తూ కూడా చూస్తూ ఊరుకోడం ధర్మంకాదు మీకు.'

ఇలా రకరకాలుగా ఓ అరడజను ఉత్తరాలు — ఒక వాక్యం మొదలు వొక పేజీవరకూ పొడిగిస్తూ — రాసిపడేస్తూ వొచ్చాను; మధ్యాహ్నం మూడునించి సాయింకాలం అయిదయ్యే లోపుని.

ఉత్తరాలు పడేస్తున్నప్పుడు ఆవిడ నన్ను చూడకుండానూ ఆవిడ వాకిట్లోకొచ్చి ఒక్కొక్కటీ పట్టుకుపోయేటప్పుడు ఆవిణ్ణి నే చూసినట్టు ఆవిడికి తెలియకుండానూ జాగర్త పడ్డాను.

కుతూహలం చావలే దానికి. కోపమూ అసహ్యమూ లేవు. అది నే గమనించింది.

అయిదింటికి నేను ఆపుచేసిన టపా ఆవిడ ఇంకో అరగంట వరకూ ఎదురుచూస్తూనే వుంది.

• • •

రాత్రైంది. పన్నెండు దాటింది.

సుందరమ్మగారు కిందివాకిట్లో మంచం వేసుకుని నిశ్చింతగా నిద్రపోతోంది.

సరిగ్గా ఎదురుగా డాబామీద పిట్టగోడ కానించుకుని వేసుకున్న మంచంమీద నేను కూచున్నాను. అర్ధరాత్రి ఎప్పుడవుతుందా అని చూస్తూ.

చుట్టూ తిరిగి వెళితే ఆవిడికీ నాకూ యిరవై మేడ మెట్లూ, మూడు గదులూ దూరం.

దూకగలిగితే నిలువున్నర గోడే అడ్డం.

దూకేలోపుని దృష్టి సారించడం మంచిదన్నారు.

అదీ అయిపోయింది.

'మౌనమే అర్ధాంగీకారం. ఆవిడ ఇంతకన్నా ఎలా చెబుతుందిలే,' అనుకున్నాను.

మా బాబిగాడి వుయ్యాలా మంచంమోకు తీసి డాబా తూములోంచి పోసి, ఇవతల కొస నా మంచంకోడుకి ముడెట్టి, దిగేశాను, జాగ్రత్తగా.

మంచంమీద వేసిన కాలు కిందపడేలోగా సుందరమ్మగారు కదిలి లేచింది. కాని ఆవిడ అరవకముందే వెళ్ళి ఎదటపడ్డాను. 'దొంగకాదు; నేను—' అన్నాను సన్నంగా.

అంత వెన్నెట్లోనూ ఆవిడ మొహంలోపడ్డ భావాన్ని నేను చదవలేకపోయాను. ఆలోచించుకోకముందే నా మీదికి ఒరిగిందావిడ.

ఇష్టపడిందనుకున్నాను. గుండెలమీద హత్తుకొని వీపుమీద చెయ్యివేసేను. మరుక్షణంలో ఆవిడ తెలివితప్పి యిలా పడిందని తెలుసుకున్నాను.

అలవాటులేని ఆవిణ్ణి అలవాటుగా ఎత్తి మంచంమీద పడుకోబెట్టాను నేను.

మొహంమీద నీళ్ళుజల్లి రెండు నిమిషాల్లో తెలివి తెప్పించాను. మంచంమీద కూచుని ఆవిడ కపోలాల్నీ లలాటాన్నీ స్పృశిస్తూ — మొదటిమాటుగా — దొంగపని చేస్తున్నానని స్ఫురిస్తే సమాధానం చెప్పకోలేకపోయాను. ధైర్యం చెప్పుకుంటున్నాను.

బాణంలా లేచింది సుందరమ్మగారు. మూలకి వెళ్ళి ముడుచుకుపోయి కూచుంది.

నింపాదిగా నడిచెళ్ళి మోకాళ్ళమీద కూచున్నాను, ఆవిడ కెదురుగా. గెడ్డంకింద చెయ్యివేసి పైకెత్తుతూ 'భయం వేసిందా ?' అన్నాను, లాలనగా.

నా చెయ్యి తప్పించేసింది; నిమ్మళంగా ఆవిడ. 'ఏమిటిలా వొచ్చారు ? కలేమో అనుకున్నా. పెద్దకలొస్తే వొళ్ళు తెలియదు నాకు.' అని, వొక్క నమస్కారం చేసి, 'వెంటనే వెళ్ళిపోరూ ?' అందావిడ.

నాకు నోట మాట రాలేదు. మెత్తగా ప్రార్థించడంలో అరితేరిపోయిన సన్న మెత్తదనమే బాణిసని చేసుకుంటోంది.

'వెళతాను గా—ఒక్కసారి...' నాకు మాటలు రావడం లే దెందుకో.

ఆవిడ నవ్వుతోంది. '—ఏముంది ఇందులో? కుర్రాడివి గనక తొందరపడ్డావు. తప్పు. వెళ్ళిపో. నిచ్చెన యివ్వనా?... ఎంత పని చేశావు! పొద్దున్నే నీ కాయితాలు తెచ్చి నీ కిద్దా మనుకుంటు న్నాను... సుఖంగా వుంటుందనుకుంటున్నానా నాయనా?... లేదు లేదు .. అరిచి నలుగుర్నీ పిలవనా?... పిలవను. అరిచినా ఆడదానికే నష్టం...' నవ్వుతూ మొదలుపెట్టి ఏడుస్తూ ముగించిందావిడ.

"నీకు న్యాయంకాదు. రెణ్ణెల్లబట్టి నన్ను కవ్వించి కాల్చే స్తున్నావు. కుర్రాడికింద కట్టేసి పొమ్మంటావా? ఏమిటిది—? నీకే తెలుస్తుంది —లే— ఒక్కసారి ..'

ఇందాక సునాయాసంగా మనిషినంతా ఎత్తగలిగేనా; ఇప్పుడు ఒక్క చెయ్యిమాత్రం అంతకి ఎన్నోరెట్లు బరువైపోయింది. నా వేళ్ళ అచ్చులు ఆవిడ ముంజేతిమీదపడి కనిలిపోడం ఆ వెన్నెట్లో స్పష్టంగా కనిపించింది.

"నేను నా మట్టుకు శుభ్రంగావున్నా నీకే కష్టంగా వుందా ? — నువ్వు తొడుక్కోటంలేదూ, తెల్లటి లాగుల్లూ చొక్కాలూ ? మా తమ్ముడల్లే వున్నావని కొంచెం చనువుగా వుంటే — నీ బుద్ధి కిట్లాతోచిందా ? — ఎంత దురదృష్టం ! ఎంత పాపం! — వెళ్ళిపోవూ తొరగా ?"

ఆ తరవాత నాక్కలిగిన అనుభవం, దాని భావం నేనంత బాగా చెప్పలేను. అదోరకం వైరాగ్యం-బహుశా శృంగార వైరాగ్య మని అంటాడేమో మా శ్రీరామ్.

అవిణ్ణి పొందితే ఏముంది, అన్నిట్లో ఒకటిగాక!

తామరాకుమీద నీటిచుక్క - బాహ్యశక్తిచేత చెదరనంత కాలమూ ఆనందదాయకంగా ముత్యంలా మిగిలిపోతుంది. దాన్ని కబళించి ఆ ఆనందం గుత్తపరుచుకుందామని ప్రయత్నిస్తే మరుక్షణం అదీ అనంత తటాకజలంలో వో బిందువు. ఆనందం లేదు; అసలు నీటిచుక్కే లేదు ...